నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 19 డిసెంబర్ 2023 TUESDAY, DECEMBER 19, 2023 | SIDDIPET | పేజీలు : 8 PAGES




హైదరాబాద్‌లోని సచివాలయంలో బాధ్యతలు చేపడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# బాధ్యతల స్వీకరణ

రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

8



గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామానికి చెందిన పల్లవి ప్రశాంత్‌కు విజేత బహుమతి అందజేస్తున్న హీరో నాగార్జున

# రైతు బిడ్డ.. బిగ్‌బాస్ విజేత

- ఏడో సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన పల్లవి ప్రశాంత్
- ప్రశాంత్‌ది గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామం
- పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు
- స్వగ్రామంలో పండుగ వాతావరణం
- రైతుబిడ్డ పేరుతో ప్రశాంత్ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు

మధ్యపేజీల్లో..

**రైతు బిడ్డకే బిగ్‌బాస్-7 కిరీటం** దక్కింది. రియాల్టీ షో విజేతగా గజ్వేల్ మండలం కొల్గూరుకు చెందిన పల్లవి ప్రశాంత్ నిలిచారు. ఆదివారం సినీనటుడు, బిగ్‌బాస్ హోస్ట్ నాగార్జున విజేతను ప్రకటించారు. ఫైనల్ టైటిల్ కోసం ప్రశాంత్‌తోపాటు అర్జున్, శివాజీ, ప్రిన్స్ యావర్, అమర్‌దీప్, ప్రియాంక పోటీలో నిలిచారు. నలుగురు ఎలిమినేట్ కాగా అమర్‌దీప్, ప్రశాంత్ మధ్య పోటీ ఏర్పడింది. ప్రేక్షకుల ఓట్లు, షోలో అత్యుత్తమ ప్రదర్శనతో ప్రశాంత్ అంతిమ విజేతగా నిలిచాడు. సోమవారం ప్రశాంత్‌కు స్వగ్రామంలో ఘన స్వాగతం లభించింది. రైతుబిడ్డ పేరుతో ప్రశాంత్ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు చేస్తూ ప్రజాదరణ పొందారు. ఈక్రమంలోనే బిగ్‌బాస్ షోలో పాల్గొనే అవకాశం దక్కింది.

- గజ్వేల్, డిసెంబర్ 18




## ధనుర్మాస వ్రతం

ధనస్సులో సూర్యుడు ఉండే కాలమే ధనుర్మాసం

ఈ నెల 16 నుంచి జనవరి 14 వరకు..

విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం

# పుణ్యఫలం

- ఎన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు
- ఆలయాల్లో తిరుప్పావై పఠనం, గోదా కల్యాణం
- ఈ మాసంలోనే ముక్కోటి ఏకాదశి, గీతాజయంతి పర్వదినాలు
- భక్తులతో కిటకిటలాడుతున్న వైష్ణవ ఆలయాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



మద్దూరు రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**మహావిష్ణువుకు** ప్రీతికరమైన మాసం ధనుర్మాసం. పరమపవిత్రమైన ఈ మాసం ఈనెల 16న ప్రారంభమైంది. సంక్రాంతికి నెలరోజుల ముందు సూర్యుడు ధనుర్రాశిలో ప్రవేశించడంతో ధనుర్మాసం ప్రారంభమవుతుంది. తిరిగి సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ముగుస్తుంది. ధనుర్మాసం ప్రారంభాన్ని పల్లెల్లో సంక్రాంతి నెల అంటారు. ఈనెల అంతటా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తిరుప్పావై ప్రవచనాలతో ఆలయాలు మార్మోగుతున్నాయి. చివరిరోజు జనవరి 14న గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించనున్నారు. నెల రోజుల పాటు ధనుర్మాసవ్రతాన్ని ఆచరిస్తే పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

- మద్దూరు (ధూళిమిట్ట), డిసెంబర్18

# నాపై ఆరోపణలు.. రాజకీయ కుట్రే

దళితబంధు పంపిణీలో కమీషన్లు బూటకం

- అధికార పార్టీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నది
- లై డిటెక్టర్ పరీక్షకూ సిద్ధం
- కాంగ్రెస్ భౌతికదాడులకు పాల్పడుతున్నది
- బీఆర్ఎస్ హయాంలోనే అన్నివర్గాలకు న్యాయం
- అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

మధ్యపేజీల్లో..

**తనను బద్నాం చేసేందుకు** రాజకీయకుట్ర జరుగుతున్నదని, దళితబంధు మంజూరు కోసం కమీషన్లు తీసుకున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తి తనపై ఫిర్యాదు చేసిన విషయమై ఆయన స్పందించారు. ఐదేండ్లు ఎమ్మెల్యేగా పనిచేసినా తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, కేవలం జీతం మాత్రమే తీసుకుని పనిచేశానని పేర్కొన్నారు. నిజాలను వెలుగులోకి తెచ్చేందుకు అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షకూ సిద్ధమన్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చి రాగానే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై వేధింపులకు పాల్పడుతున్నదని, అధికారులను తమ దారిలోకి తెచ్చుకునేందుకు బెదిరింపులకు దిగుతున్నదని మండిపడ్డారు.

- టేక్మాల్, డిసెంబర్ 18



మెదక్ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సోదరుడు రాహుల్ కిరణ్